RNI NO. 2011/39006

# పబ్లిక్ టుడే

దిన పత్రిక జనం కోసం

అనంతపురం
శ్రీ సత్యసాయి జిల్లా

సంపుటి : 3 సంచిక : 105 శుక్రవారం 17 ఏప్రిల్ 2026

పబ్లిషర్ : రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా



## సత్యం, దయ, క్షమ జీవన మార్గదర్శకాలు

❖ శ్రీవేంకటేశ్వరుడు కరుణామయుడు

❖ బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

**తిరుపతి, పబ్లిక్ టుడే:** నిత్య జీవితంలో సత్యం, దయ, క్షమ వంటి సద్గుణాలను ఆచరించడం ద్వారా మనిషి జీవితం సార్థకమవు తుందని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు తెలిపారు. టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో గురువారం సాయంత్రం నిర్వహించిన ధార్మికోపన్యాస కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా "నిత్య జీవితంలో ధర్మాచరణం" అనే అంశంపై ఉపన్యసించిన ఆయన, కాలానుగుణంగా ధర్మంలో మార్పులు వచ్చినా సత్యం ఎప్పటికీ నిలకడగా ఉంటుందని తెలిపారు. సత్యం, అహింస, దయ, క్షమ, సహనం వంటి గుణాలు ధర్మానికి మూలాధారాలని, ఇవే మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని చెప్పారు. ఎక్కడ ధర్మం ఉంటుందో అక్కడ భగవంతుని సాన్నిధ్యం తప్పక ఉంటుందని, శ్రీరాముడు ధర్మానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ

2లో





## ముగిసిన చంద్రబాబు మార్క్ రాజకీయం

❖ లోకేష్ వర్గానికే పెద్దపీట ❖ రెడ్లకు తగ్గిన ప్రాధాన్యత

❖ మాజీ సిఎంల కుటుంబాలకు మొండి చేయి

❖ సీనియర్లకు దక్కని పదవులు ❖ సర్వత్రా అసంతృప్తి



**రాయలసీమ బ్యూరో పబ్లిక్ టుడే:** బుధవారం ప్రకటించిన టిడిపి జాతీయ, రాష్ట్ర కమిటీలలో పూర్తిగా నారా లోకేష్ రూపొందించారని పార్టీ వర్గాలు భావిస్తున్నారు. ఈ కమిటీలలో లోకేష్ తన వారికే అధికశాతం పదవులు ఇచ్చారు. ఒకవిధంగా చూస్తే రాయలసీమ జిల్లాల్లో సీనియర్ల పేరుతో చంద్రబాబు మనుషులు అనుకున్న వారినందరిని పక్కన పెట్టారు. ముఖ్యంగా బలమైన రెడ్డి సామాజిక వర్గం నేతలకు షాక్ ఇచ్చారు. టిడిపి జాతీయ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగనున్నారు. అయితే లోకేష్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్ నియమితులయ్యారు. అంటే ఇక నుంచి చంద్రబాబు రబ్బర్ స్టాంపు అధ్యక్షుడుగా మారక తప్పదని పరిశీలకులు భావిస్తున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావును కొనసాగిస్తూనే, పొలిట్ బ్యూరోలో 29 మందికి చోటు కల్పించారు. ఇందులో సీమకు ప్రాతినిధ్యం కల్పించలేదు. జాతీయ కమిటీలో 31 మంది, రాష్ట్ర కమిటీలో 185 మందికి అవకాశం కల్పించారు.

2లో

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం, పబ్లిక్ టుడే :** ప్రజా సమస్యల పరిష్కారంలో తమ ప్రభుత్వం జవాబుదారీతనంగా వ్యవహరిస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీల నుంచి ప్రజలు తరలివచ్చి ఎమ్మెల్యేకు తమ సమస్యలు చెప్పుకున్నారు. ప్రతి ఒక్కరితో ఓపిగ్గా మాట్లాడుతూ వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ఇందులో పింఛన్లు, రేషన్ కార్డులతో పాటు వివిధ రకాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయం స్థాయిలో పరిష్కారమయ్యే వాటికి అక్కడ అర్జీలు ఇవ్వాలని సూచించారు. ఎవరైనా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ

2లో



## ముగిసిన చంద్రబాబు

# మార్కు రాజకీయం !

(మొదటి పేజీ తరువాయి)

అన్ని కమిటీల్లో మహిళలకు 24 శాతం పదవులు ఇచ్చారు. రాష్ట్ర కమిటీలో 40 శాతం బీసీలు, 25 శాతం ఎస్సీలకు స్థానం కల్పించారు. ఎస్టీలకు 3.8శాతం, మైనారిటీలకు 7 శాతం అవకాశం కల్పించారు. అయితే కర్నూలు జిల్లాకు చెందిన మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి, కుమారుడు సూర్య ప్రకాష్ రెడ్డి, మరో మాజీ ముఖ్య నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తమ్ముడు కిశోర్ కుమార్ రెడ్డిలను పార్టీ పదవుల నుంచి తప్పించారు. గతంలో పొలిట్ బ్యూరో లో ఉన్న కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి భర్త ఆర్ శ్రీనివాసులు రెడ్డిని జోన్ కోఆర్డినేటర్ గా పరిమితం చేశారు. పులివెందులకు చెందిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని జాతీయ ఉపాధ్యక్షునిగా నియమించారు. అనంతపురం జిల్లానుంచి దీపక్ రెడ్డి జాతీయ అధికార ప్రతినిధి అయ్యారు. మిగిలిన ప్రముఖ నేతలు కొందరిని పక్కన బెట్టారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన దొరబాబు, సురేంద్ర కుమార్, గౌనివారి శ్రీనివాసులు, పరసా రత్నం, డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి, డాక్టర్ సప్తగిరి ప్రసాద్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, రెడ్డివారి గురవారెడ్డి, మబ్బు దేవనారాయణ రెడ్డి, సూరా



సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ తదితర నేతలను పార్టీ పదవుల నుంచి తొలగించారు. తిరుపతికి చెందిన ఎన్ విజయకుమార్ ను జాతీయ అధికార ప్రతినిధిగా, జి నరసింహ యాదవ్ ను రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, గురజాల మాల్యాద్రిని నాలెడ్జ్ కమిటీ చైర్మన్ గా, రవి నాయుడును కార్య నిర్వాహక కార్యదర్శిగా,అనితా యాదవ్, పురిమిట్ల కుమారులను కార్యదర్శులుగా నియమించారు. అంటే తిరుపతి నగరం నుంచే అరుమందికి పదవులు దక్కాయి. కాగా శ్రీకాళహస్తికి చెందిన దశరథ ఆచారి, సత్యవేడుకు చెందిన డాక్టర్ చందన స్రవంతిని కార్యదర్శులుగా నియమించారు.

పలమనేరు ఎమ్మెల్యే ఎన్ అమరనాథ రెడ్డిని తిరిగి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. జి డి నెల్లూరు నియోజక వర్గానికి చెందిన భీమినేని చిట్టిబాబు నాయుడును రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా, కె అరుణను కార్యదర్శిగా నియమించారు. నగరి నుంచి లక్ష్మీ ప్రసన్న , మీరా నేతాజీకి కార్యదర్శులుగా చోటు కల్పించారు. రెడ్డి సామాజిక వర్గానికి బలమైన స్థావరంగా చెప్పబడే రాయలసీమ నుంచి నలుగురు రెడ్లకు మాత్రమే పదవులు దక్కాయి. కమ్మ సామాజిక వర్గం నుంచి నలుగురిని పదవులు వరించాయి. బలిజ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత దొరక లేదు. దీనితో చాలా మందిలో అసమ్మతి వ్యక్తం అవుతోంది.

---

### సత్యం, దయ, క్షమ

## జీవన మార్గదర్శకాలు

(మొదటి పేజీ తరువాయి)

నిత్య జీవితంలో ధర్మాచరణకు పెద్దపీట వేయాలని, ముఖ్యంగా తల్లిదండ్రులను గౌరవించడం, గురువులను స్మరించడం, పెద్దలను ఆదరించడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం మన బాధ్యత అని చెప్పారు. సనాతన ధర్మంలో తల్లికి అత్యున్నత స్థానం ఉందని, తల్లిని ప్రేమగా చూసుకోవడం, సేవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని వివరించారు. అలాగే గోసేవ సనాతన ధర్మానికి ప్రాణస్వరూపం అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ గోవులను సంరక్షించి సేవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ధర్మాచరణలో ఓర్పు ముఖ్యమైన గుణమని, ఓర్పును మించిన ధర్మం లేదని చెప్పారు. శ్రీవేంకటేశ్వర స్వామివారు క్షమాగుణంతో భక్తులపై అపార కరుణ చూపుతున్నారని పేర్కొన్నారు. ధర్మబద్ధమైన జీవన విధానం ద్వారా వ్యక్తిగత శాంతి, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ సత్యం, దయ, క్షమ వంటి విలువలను ఆచరిస్తూ జీవించడమే నిజమైన భగవద్భక్తి అని పిలుపునిచ్చారు. చాగంటి వారి ఉపన్యాసాన్ని వినేందుకు విచ్చేసిన భక్తులతో మహతి కళాక్షేత్రం కిక్కిరిసిపోయింది. ఆయన అందించిన ఆధ్యాత్మిక సందేశాలు శ్రోతలను ఆలోచనలో ముంచెత్తి, భక్తి భావాన్ని పెంపొందించాయి. సమాజంలో నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. వేదాలు, ఉపనిషత్తులు, వేదాంగాల సారాంశాన్ని ప్రజలకు సులభంగా అందిస్తూ విలువలను పెంపొందించాలని చెప్పారు. టీటీడీ భక్తులకు నిరంతర సేవలు అందిస్తూ, ప్రతి రోజూ ఎందరో భక్తులకు అన్నప్రదాలు న్నట్లు తెలిపారు. "భక్తుల సేవే -- భగవంతుడి సేవ" అనే భావంతో పనిచేస్తున్న టీటీడీ ఇలాంటి కార్యక్రమాలు ఆధ్యాత్మిక ఉపశమనాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారిని టిటిడి అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో ( వైద్యం, విద్య) డా.ఎ.శరత్, సివిఎస్వో కేవీ మురళీకృష్ణ ఘనంగా సత్కరించింది స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, జేఈవో (విద్య, ఆరోగ్యం) డా. ఎ. శరత్, సీవీఎస్వో కే.వి. మురళీకృష్ణ, సిపిఆర్ఓ డాక్టర్ టి. రవి, డిపిపి అదనపు కార్యదర్శి కళ్యాణి, డిప్యూటీ ఈవోలు గోవింద రాజన్, ఆనందరాజు, పలువురు అధికారులు, ఆధ్యాత్మిక ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల

## పరిష్కారమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి అర్జీకి పరిష్కారం చూపేలా పని చేస్తున్నామన్నారు. కొన్ని సమస్యలకు పరిష్కారం కాని పక్షంలో అవి ఎందుకు కావో కూడా ప్రజలకు వివరిస్తున్నామన్నారు. కొత్త పింఛన్లు, రేషన్ కార్డులపై ఎవరూ ఆందోళన చెందవద్దని.. త్వరలోనే వాటిని మంజూరు చేస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.



# ధర్మవరంలో కంటి వెలుగుల సాఫల్యం

- మంత్రి సేవలకు పాలాభిషేకంతో అభినందనలు
- అంకితభావంతో సేవలందించిన శంకర నేత్రాలయ వైద్యులకు ఘన సన్మానం
- మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో విశేష ఫలితాలు - పాలాభిషేకంతో కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు
- 1000 మందికి స్క్రీనింగ్ - 100 మందికి చూపు - 1000 మందికి పరీక్షలు - 396 మందికి శస్త్రచికిత్సలు
- విజయవంతమైన 396 కంటి ఆపరేషన్లు - ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన మంత్రి సత్యకుమార్ యాదవ్







**ధర్మవరం, పబ్లిక్ టుడే :** ధర్మవరం నియోజకవర్గంలో ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను సమగ్రంగా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ చేపట్టిన చర్యలు స్పష్టమైన ఫలితాలను ఇవ్వడం జరిగిందని మంత్రి కార్యాలయం వెల్లడించింది. ముఖ్యంగా కంటి ఆరోగ్య రంగంలో అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు ప్రజల్లో విశేష స్పందన రాబడిందని మంత్రి కార్యాలయం పేర్కొంది.

మంత్రి ప్రత్యేక చొరవతో సంస్కృతి సేవా సమితి సహకారంతో, అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో గత పది రోజులుగా నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలు విజయవంతంగా కొనసాగినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. గ్రామీణ ప్రాంతాలకు నిపుణుల వైద్యం చేరువ కావడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ శిబిరానికి హాజరవడం జరిగిందని కార్యాలయం వివరించింది. గత పది రోజులుగా నిర్వహించిన కంటి పరీక్షల్లో మొత్తం 1000 మంది రోగులకు స్క్రీనింగ్ నిర్వహించగా, అందులో 396 మందిని కంటిశుక్లం (క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలకు ఎంపికైనట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. అదనంగా 290 మందిని మెరుగైన వైద్యం కోసం చెన్నై శంకర నేత్రాలయ బేస్ హాస్పిటల్‌కు రిఫర్ చేసినట్లు మంత్రి కార్యాలయం వెల్లడించింది. అదేవిధంగా, ఆరు రోజుల పాటు నిరంతరంగా నిర్వహించిన కంటిశుక్లం శస్త్రచికిత్సల్లో మొత్తం 396 మందికి విజయవంతంగా ఆపరేషన్లు నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపిన విషయాన్ని మంత్రి కార్యాలయం స్పష్టం చేసింది.

శస్త్రచికిత్సల అనంతరం రోగులు వేగంగా కోలుకుంటూ తమ సాధారణ జీవనశైలికి తిరిగి చేరుకుంటున్నారని కార్యాలయం వివరించింది. ఈ కార్యక్రమం ప్రభావం కేవలం గణాంకాలకే పరిమితం కాలేదని, ప్రతి సంఖ్య వెనుక ఒక జీవితం, ఒక కుటుంబం, ఒక కొత్త ఆశ ఉందని మంత్రి కార్యాలయం భావోద్వేగంగా తెలియజేసింది. ఈ సేవా కార్యక్రమం ద్వారా మళ్లీ ప్రపంచాన్ని చూడగలిగిన ఆనందంతో పలువురు లబ్ధిదారులు మంత్రి పై అపారమైన అభిమానంతో పాలాభిషేకం చేయడం జరిగింది. కంటి వెలుగు అంటే జీవన వెలుగు అనే భావనను ఆచరణలో చూపిస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ సేవా భావానికి ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారని కార్యాలయం వెల్లడించింది. ఇదిలా ఉండగా, గత పది రోజులుగా అంకితభావంతో సేవలందిస్తున్న శంకర నేత్రాలయ వైద్య సిబ్బందిని మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించింది. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలనే దిశగా మంత్రి సత్యకుమార్ యాదవ్ కృషి కొనసాగుతుందని మంత్రి కార్యాలయం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎం.ఈ.ఎస్.యు భాను ప్రకాష్ రెడ్డి, శంకర నేత్రాలయ సర్జన్ సుజయ్ సర్కార్, సర్జన్ సాకిబ్ ఉమర్, వైద్య సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా సంబరాలు

## - పౌష్టికాహారమే ఆరోగ్యానికి మూలాధారం





**ధర్మవరం, పబ్లిక్ టుడే :** ధర్మవరం పట్టణంలోని ఎస్వీఆర్ కాలనీ 4వ అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా అవగాహన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డి ఎం,హెచ్ ఓ డాక్టర్ భాగ్యలక్ష్మి, సిడిపిఓ జయంతి ముఖ్య అతిథులుగా విచ్చేసి పౌష్టికాహార ప్రాముఖ్యతపై దిశానిర్దేశం చేశారు.

**డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ భాగ్యలక్ష్మి ప్రసంగం:** గర్భవతులు, బాలింతలు తమ ఆహారంలో ఐరన్, కాల్షియం అధికంగా ఉండే మునగాకు, గుడ్లు, పాలు తప్పనిసరిగా తీసుకోవాలని డాక్టర్ భాగ్యలక్ష్మి సూచించారు. ముఖ్యంగా గర్భవతులు రక్తహీనత బారిన పడకుండా ఉండాలంటే బెల్లం, వేరుశనగ చిక్కీలు మరియు తాజా ఆకుకూరలు తీసుకోవడం అవసరమన్నారు. జంక్ ఫుడ్స్ (నూనెలో వేయించినవి, ప్యాకెట్ ఫుడ్స్) తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఎదుగుదల కుంటుపడుతుందని, కావున ఇంట్లో వండిన తాజా ఆహారానికే ప్రాధాన్యత ఇవ్వాలని హెచ్చరించారు.

**సిడిపిఓ జయంతి ప్రసంగం:** చిన్నపిల్లల అభివృద్ధిలో మొదటి ఐదు సంవత్సరాలు అత్యంత కీలకమని సిడిపిఓ జయంతి పేర్కొన్నారు. ముఖ్యంగా రెండేళ్ల లోపు పిల్లల మెదడు 80 శాతం అభివృద్ధి చెందుతుందని, ఈ సమయంలో పిల్లలను మొబైల్ ఫోన్లు మరియు టీవీ వంటి స్క్రీన్ వినియోగానికి పూర్తిగా దూరంగా ఉంచాలని స్పష్టం చేశారు. చిప్స్, కుర్కురే వంటి జంక్ ఫుడ్స్ కు బదులుగా శనగలు, పల్లీలు, పాప్‌కార్న్ మరియు పండ్ల వంటి సహజ సిద్ధమైన స్నాక్స్ ఇవ్వడం ద్వారా పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. అలాగే మొదటి ఆరు నెలలు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే డయాబెటిస్, రక్తపోటు వంటి సమస్యలను అరికట్టవచ్చని తెలిపారు. సచివాలయం అడ్మిన్ హరి భూషణ్ మాట్లాడుతూ సచివాలయాల ద్వారా అంగన్‌వాడీ సేవలను పర్యవేక్షిస్తూ ప్రతి లబ్ధిదారునికి పౌష్టికాహారం అందేలా చూస్తున్నామని తెలిపారు. ఓబీసీ పట్టణ అధ్యక్షుడు మహేష్ ప్రజాపతి మాట్లాడుతూ పౌష్టికాహారం అనేది ధనవంతులకే పరిమితం కాదని, మన చుట్టూ తక్కువ ధరలో లభించే కూరగాయలు, పండ్లతోనే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని సూచించారు.

**సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో అవగాహన:** కార్యక్రమ నిర్వాహకులు, సూపర్వైజర్ అరుణ మాట్లాడుతూ పోషణ్ పక్వాడా లక్ష్యాలను వివరిస్తూ.. గర్భవతులు మరియు బాలింతలు తీసుకోవాల్సిన సమతుల్య ఆహారంపై డెమో ఇచ్చారు. ఇంట్లో లభ్యమయ్యే వ్యర్థ పదార్థాలతో పిల్లల కోసం ఆట బొమ్మలు ఎలా తయారు చేసుకోవాలో తల్లిదండ్రులకు నేర్పించారు. పిల్లల సంరక్షణలో అంగన్‌వాడీల పాత్రను వివరిస్తూ, ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తితే వెంటనే సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

**దాతల సహకారం:** ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రానికి దాతలు స్వప్న మరియు వనజ 10 కుర్చీలు, ఆట బొమ్మలను వితరణ చేశారు. వీరి ఉదారతను అధికారులు అభినందించారు. అనంతరం వెల్ఫేర్ ఆఫీసర్ శశికళ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అంగన్‌వాడీల కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తలారి నాగేశ్వరి, టీ.వీ పుష్పలత, ఎం తనుజ, ఎన్ పవనేశ్వరి, డి.రమాదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్ అరుణ, గర్భవతులు, బాలింతలు, బిజెపి నాయకులు ముక్కరపు కుమార్ స్వామి, ఓబులేసు, స్థానిక కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# యావత్ మహిళా లోకం గర్వించే రోజు ఇది

- పార్లమెంట్‌లో మహిళా బిల్లుపై ఎమ్మెల్యే పరిటాల సునీత హర్షం
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, పెమ్మసాని, రామ్మోహన్ నాయుడుతో భేటీ
- పలువురు ఎంపీల ఇళ్లలో ఆత్మీయ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత - మహిళా ఎమ్మెల్యే, ఎంపీలతో కలిసి సందడిగా గడిపిన ఎమ్మెల్యే సునీత




**అనంతపురం, పబ్లిక్ టుడే :** పార్లమెంట్‌లో మహిళా నారీ శక్తి వందన్ అధినియం బిల్లు ప్రవేశపెట్టడం. దేశంలో యావత్ మహిళా లోకం గర్వించే రోజుగా నిలిచిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభివర్ణించారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో ఆమె సహచర మహిళా ప్రజాప్రతినిధులతో కలిసి ఢిల్లీకి వెళ్లారు. ఇందులో భాగంగానే ఉదయం ఢిల్లీలోని ఎంపీ లావు కృష్ణదేవరాయలు

నివాసంలో అల్పాహారం విందుకు హాజరయ్యారు. ఆ తర్వాత పార్లమెంట్ ఆవరణంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో భేటీ అయ్యారు. మంత్రి సీతారామన్ అందరినీ ఎంతో ఆప్యాయంగా పలకరించారు. మహిళా బిల్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కూడా ఎమ్మెల్యే పరిటాల సునీత సహచర ప్రజాప్రతినిధులతో కలిశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే సునీతను ఆప్యాయంగా పలకరిస్తూ కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత సాయంత్రం మంత్రి పెమ్మసాని నివాసంలో జరిగిన అల్పాహార విందులో పాల్గొన్నారు. ఆ తర్వాత కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నివాసానికి వెళ్లారు.

అక్కడ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ఆత్మీయ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా బిల్లు ప్రవేశపెట్టడం తమ కళ్లారా చేసే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ చారిత్రక ఘట్టానికి మేము కూడా సాక్షులు అవుతుండడం గర్వంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు ఇప్పటికే అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని.. అయితే రాజకీయాల్లో ఇంకా వారికి సముచితమైన స్థానం దక్కడం లేదు. జనాభా ప్రకారం మహిళలకు కూడా చట్టసభల్లో ప్రాధాన్యం ఉండాలన్నారు. ఏపీలో మహిళలను ప్రోత్సహించే విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు.


అసెంబ్లీలో కూడా మిగిలిన పార్టీల కంటే ఎక్కువ స్థానాలు ముఖ్యమంత్రి చంద్రబాబు కేటాయిస్తున్నారన్నారు. ఇప్పుడు 33శాతం అన్నది చట్టంగా మారితే.. మహిళా లోకం సంతోషిస్తుందన్నారు. రాజకీయంగా వారికి మరిన్ని అవకాశాలు ఇచ్చినట్టు అవుతుందన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ లో ఈ బిల్లు పాస్ కావాలని ఆమె ఆకాంక్షించారు. మిగిలిన పార్టీలు దీనిని రాజకీయంగా చూడకుండా మద్దతివ్వాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు.




# ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకల్ని విజయవంతం చేయండి

- మెగా రక్తదానంలో పాల్గొని ప్రాణదాతలు కండి - రక్తదాతలకు 3 లక్షల ప్రమాద భీమ సౌకర్యం

**కంబదూరు, పబ్లిక్ టుడే :** అనంతపురం జిల్లా కంబదూరు మండలం కర్తనపర్తి గ్రామ పంచాయతీలో కార్యకర్తలు, నాయకులతో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ మండల పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు శివన్న, గాజుల శ్రీరాములు, దండా వెంకటేషులు, లింగా సురేంద్ర, క్లస్టర్ ఇంచార్జులు సన్న తిమ్మారాయుడు, నాగరాజు, రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కొండాపురం అనిల్ చౌదరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మనోహర్ తో కలసి సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, విజనరి లీడర్, దేశం గర్వించదగ్గ నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76 వ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రజావేదిక నందు పెద్ద ఎత్తున వేడుకలతో పాటు, మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకుని పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేసి



ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని, రక్తదానం చేసే వారికి 3 లక్షల రూపాయలు ప్రమాద భీమ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులు పోరుబాట

## - మహా పాదయాత్రను విజయవంతం చేయండి
## - వెట్టి చాకిరి ఇంకెన్నాళ్లు చేయాలి



**అమరాపురం, పబ్లిక్‌టుడే:** మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా బాలికలా విద్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది, క్లస్టర్ రిసోర్స్ పర్సన్, గత 21 సంవత్సరాల నుండి రాష్ట్రంలోని అన్ని మండలాల్లోని అన్ని మండల విద్యాశాఖ కార్యాలయం నందు ప్రతి ఉన్నత పాఠశాల నందు భవిత కేంద్రాలలో కేజీబీవీ పాఠశాల నందు అలాగే జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం నందు ఇలా 18 విభాగాల ఉద్యోగులు అయినా డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు మండల్ లెవెల్ అకౌంటెంట్లు, మెసెంజర్లు, క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్లు, ఐ ఆర్ పి లు, ఫిజియోథెరపీస్టులు, ఆయాలు పార్ట్ టైం ఇన్స్ట్రక్చర్స్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాల ప్రిన్సిపల్, సిఆర్‌టిలు, పీజీటీలు, టీచింగ్, టీచింగ్ సిబ్బంది తదితరులు జాలిచాలని దాలతో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నాం. గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మేము 22 రోజులు మా సమస్యల పైన సమ్మె చేశాం. ఆ సమయంలో ప్రస్తుత కూటమిక నాయకులు మా సమీ శిబిర్యానికి వచ్చి మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మీకు జీతాలు పెంచి అని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయితే రెండు సంవత్సరాల అవుతున్న కూడా ఒక్క రూపాయి జీతం కూడా పెంచలేదు. అలాగే ఏ సమస్య కూడా పరిష్కరించలేదు అని సమగ్ర శిక్ష ఉద్యోగస్తులు తెలియజేశారు. అక్షత్ మా విద్యాశాఖకు నారా లోకేష్ మంత్రిగా ఉండి కూడా మాకు న్యాయం చేయకపోవడం అత్యంత బాధాకరంగా భావిస్తున్నామని సమగ్ర శిక్ష వస్తువులు తెలిపారు. ఇందుకు నిరాశనగ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో కలసి మా బాధలు చెప్పడానికి మే 15 వ తేదీన మంత్రి నారా లోకేష్ ఇంటికి పాదయాత్రగా వెళ్తున్నాం అని వారు తెలిపారు.

**ప్రధాన డిమాండ్ :** సమగ్ర శిక్షలో పనిచేస్తున్న విద్య శాఖలో విలీనం చేసి, అందరికీ వేతనాలు వెంటనే పెంచాలి హెచ్ఆర్ పాలసీ మినిమం టైం స్కేల్ వాటిని అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు మంజూరు చేయాలని మెరుగైన ఆరోగ్య స్కీం అమలు చేయాలని ఎక్స్గ్రేషియా రెండు లక్షల మాత్రమే ఇస్తున్నారని వాటిని 20 లక్షలకు పెంచాలని, మరణించిన వారికి వారి కుటుంబాలను ఆదుకోవాలని, నియామకాలు ఉద్యోగాలు కల్పించాలని ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, జేఏసీ ఉపాధ్యక్షులు ఓబులేసు నాయకులు ప్రసాద్ రాజా రమేష్ మంజునాథ్ ఓబుల్ రాయ నరసింహామూర్తి మంజునాథ్, కాంతా రాజు, కృష్ణవేణి, కేజీబీవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# బడిలో చేరదాం - బాగుపడదాం

## - మండల విద్యాధికారి సత్యనారాయణ



**అమరాపురం, పబ్లిక్ టుడే :** మండల్ పరిధిలో ఉన్న బడిలో చేరుదాము- బాగుపడదాం అనే పేరుతో ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించిన సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు 16 నుంచి 23 వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ నిర్వహించడానికి స్థానిక ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న బడి వయస్సు గల పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లో నమోదు చేసేందుకు ప్రతి ఉపాధ్యాయుడు చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి సత్యనారాయణ తెలిపారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో 5 వ తరగతి 8 వ తరగతి పూర్తి అయిన విద్యార్థులు అందరిని తప్పనిసరిగా ఉన్నత పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి సత్యనారాయణ వెంకటరమణ నాయక్ తెలియజేశారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిఆర్ ఎంటిలు, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్, అందరూ బాధ్యతగా ఈ ప్రక్రియలో పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పనిచేయాలని తెలిపారు విద్యాధికారి సత్యనారాయణ తెలిపారు.

---


# నేడు మంత్రి సవిత పర్యటన



**పెనుకొండ, పబ్లిక్ టుడే :** పెనుకొండ నియోజకవర్గ ప్రజలకు మరియు మీడియా ప్రతినిధులకు తెలియజేయడమే మనగా, రాష్ట్ర మంత్రి సవిత నేడు, అనగా ఏప్రిల్ 17, శుక్రవారం రోజున పెనుకొండ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. వారి పర్యటన షెడ్యూల్ ఈ క్రింది విధంగా ఉంటుంది:

**పర్యటన షెడ్యూల్:** ఉదయం 09:00 – 10:00 గంటలకు: పెనుకొండ మండలం, కురబవాండ్లపల్లి గ్రామంలో మృతి చెందిన వీరచిన్న కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. ఉదయం 10:30 – 12:00 గంటలకు:పెనుకొండలో జరిగే నారీ శక్తి వందన" కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 03:00 గంటల నుండి: పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఫీల్డ్ అసిస్టెంట్, ఏ పీ ఓ,ఈ సి మరియు ఎంపీడీఓలతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈ పర్యటనను కవర్ చేయవలసిందిగా విజ్ఞప్తి.

# ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవింద నాయక్‌కు ఘన సన్మానం



**గుంతకల్లు, పబ్లిక్ టుడే :** జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర మరియు ఎస్సీ సెల్ కార్యదర్శి సీనియర్ నాయకులు భావన ఆధ్వర్యంలో ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించబడిన గోవింద నాయక్ కి గురువారం వీరి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. గోవింద నాయక్ మాట్లాడుతూ మా నాయకుడు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి మరియు గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రాంరెడ్డికి జిల్లా ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డికి నియోజకవర్గ యువనేత మంజునాథ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎస్టీ గిరిజన కుటుంబానికి చెందిన వ్యక్తికి ఇంత గొప్ప అవకాశం ఇవ్వడంతో నాకు చాలా సంతోషంగా ఉందని, ఇలాగే నిరంతరం వైవిఆర్ అన్న గెలుపు కోసం పార్టీ కోసం కష్టపడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి నాయకులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడ్ తోనే పిల్లల మానసిక అభివృద్ధి




**ఆగలి, పబ్లిక్ టుడే :** అగలి మండల పరిధిలోని హనుమన పల్లి, జంగమరనహళ్లిలో పంచాయితీ వారిగా పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించ జరిగింది. అంగన్వాడి సూపర్వైసర్ కె . లీలావతి మాట్లాడుతూ రెండు సంవత్సరాల లోపు పిల్లలకు 80 % మానసిక అభివృద్ధి జరుగుతుంది. అందువల్ల ఎదుగుతున్న చిన్న పిల్లలకు బాలింతలు తల్లులు తమ పిల్లలకు పూర్తిగా బేకరీ పదార్థాలు తోపుడు బండ్లపై అమ్మే ఆహార పదార్థాలను పూర్తిగా నియంత్రణ చేయాలని, ఇంట్లో తయారు చేసిన రుచి, సుచికరమైన ఆహార పదార్థాలను మాత్రమే పిల్లలకు ఇవ్వాలని సూచించారు. అలాగే పిల్లలు మొబైల్ ఫోన్ వాడకం నుండి పూర్తిగా నియంత్రించడం వల్ల కంటి సమస్యలు, మానసిక స్థితి పై ఎలాంటి ప్రభావం పడదని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు నాగరాజు, గోవిందప్ప, రాజశేఖర్ అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డకు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రథమ ర్యాంక్

## - చదువుకు పేదరికం అడ్డు రాదని నిరూపించిన పేదింటి బిడ్డ మౌనిక

**గుడిబండ, పబ్లిక్ టుడే:** మండల పరిధిలోని కరికెర గ్రామ పంచాయతీ పరిధిలోని దాసరపల్లి గ్రామానికి చెందిన మౌనిక ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలు ఉత్తమ ఫలితాలు సాధించి అటు తాను చదివిన కళాశాలకు. ఇటు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు గ్రామానికి గొప్ప పేరు సాధించడం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గుడిబండ మండలం కరికెర గ్రామపంచాయతీ పరిధిలోని దాసరపల్లి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి చెందిన మౌనిక అనే విద్యార్థి గతంలో 10వ తరగతిలో కూడా మంచి మార్కులు సాధించడంతో ఆ విద్యార్థిని తల్లిదండ్రులు ఎక్కడైనా ఒక ప్రముఖ ప్రైవేట్ కళాశాలలో తమ బిడ్డను చేర్పించి ఉన్నత చదువులను చదివించాలని కలలుగొన్నారు. అయితే మౌనిక తల్లిదండ్రులు నిరుపేదలు కావడం. రికార్డ్ చేయగానే డొక్కాడని కుటుంబం కావడంతో. కేవలం కూలీ పనులు చేసుకుని జీవనం సాగించే కుటుంబం కావడంతో ప్రైవేట్ కళాశాలలో అధిక ఫీజులు శక్తి స్తోమత లేకపోవడంతో అమరాపురంలోని కేజీబీవీ కళాశాలలో చేర్పించడం జరిగింది. తల్లిదండ్రుల కష్టాన్ని తమ కుటుంబ పేదరికం సునిసితంగా గమనించిన సదరు విద్యార్థి మౌనిక కష్టపడి




చదివి ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్ష ఫలితాలు 1000 మార్కులకు గాను 959 మార్కుల సాధించి కళాశాలలో ఫస్ట్ ర్యాంకు సాధించడంతోపాటు ఇతర విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. దీంతో అటు అమరాపురం మండలం కేజీబీవీ జూనియర్ కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది. ఇటు గుడిబండ మండలం కరికల గ్రామపంచాయతీలోని దాసరపల్లికి చెందిన మౌనిక తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు ఆనందోత్సవాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ మా దాసరపల్లి గ్రామానికి చెందిన పేదింటి బిడ్డ మౌనిక పేద కుటుంబంలో పుట్టిన కూడా ఏమాత్రం నిరుత్సాహం చెందకుండా రెట్టింపు ఉత్సాహంతో కష్టపడి చదివి అమరాపురం కేజీబీవీ కళాశాలలోని ఫస్ట్ ర్యాంక్ సాధించి ఆ కళాశాలకు మా గ్రామానికి మంచి పేరు సాధించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నామని ఎంతో గౌరవంగా ఉందని. పేదింటి బిడ్డ మౌనిక భవిష్యత్తులో కష్టపడి చదివి మంచి ఉన్నతమైన స్థానాలకు చేరుకొని భవిష్యత్తులో మరింత మందికి ఆదర్శంగా నిలవాలని వారు ఈ సందర్భంగా ఆశించారు.

# గురువుకు మించిన దైవం లేదు

## - ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది : ఎంఈఓ

**గుడిబండ, పబ్లిక్ టుడే:** ఉపాధ్యాయ వృత్తి నాటికి నేటికి ఎప్పటికీ ఎంతో పవిత్రమైనదని. గురువుకు మించిన దైవం ఈ ప్రపంచంలో ఏదీ లేదని గుడిబండ మండల విద్యాభివృద్ధి ప్రసాద్ రెడ్డి, గుడిబండ జర్నలిస్ట్ యూనియన్ ప్రెసిడెంట్ షేక్ షబ్బీర్‌లు పేర్కొన్నారు. మండల పరిధిలోని హుస్సేన్ పురం గ్రామం లోని ఎంపీపీ పాఠశాలలో ఎంటీఎస్. ఎస్టీజి ఉపాధ్యక్షుడుగా పని చేస్తున్న మహబూబ్‌బాషా పదవి విరమణ కార్యక్రమాన్ని మొరుబాలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మారుబాలు జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుధూర ప్రాంతాల నుండి ఎంటీఎస్ ఉపాధ్యాయుడిగా హుస్సేన్ పురం గ్రామానికి బదిలీపై వచ్చిన మహబూబ్బాషా ఎంతో నీతి నిజాయితీగా పనిచేస్తూ హుస్సేన్ పురం గ్రామంలోని పాఠశాలలో విద్యాభివృద్ధికి విద్యార్థులు అభ్యున్నతికి నిరంతరం కష్టపడి పనిచేసే ప్రజల అభిమానాన్ని గ్రామస్తుల ఆదరాభిమానాన్ని పొందగలిగారని. ఇది ఎంతో సంతోషకరమైన విషయమని వారు తెలిపారు. దీంతోపాటు సుదూర ప్రాంతాల నుంచి గుడిబండ మండలానికి బదిలీపై వచ్చిన ఎంటీఎస్ ఉపాధ్యాయులు కేవలం రూ.35000 జీతంతో పని చేస్తూ విద్యాభివృద్ధికి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ నిస్వార్థంగా పనిచేస్తున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి రెగ్యులర్ ఉపాధ్యాయులకు సమానంగా జీతభత్యాలు ఇచ్చి ఎంటిఎస్ ఉపాధ్యాయుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారి కుటుంబాలను కాపాడాలని వారి సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముద్దిరప్ప, రామానాయుడు, ఉమేష్, నరసింహ మూర్తి, నాగరాజు, నాగార్జున, రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున, పని భూషణ్, గోపీనాథ్ రెడ్డి, ఉపాధ్యాయ, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.





# మా అధినేత క్షమాభిక్షతో చైర్మన్ పదవి

## - తెదేపా సీనియర్ నేత చౌడప్ప వెల్లడి



**వి.కోట, పబ్లిక్ టుడే :** మా అధినేత చంద్రబాబు నాయుడు భిక్షతో చైర్మన్ పదవులు రాష్ట్రమంతా వచ్చాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత చౌడప్ప వెల్లడించారు.మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా అధినేత క్షమాభిక్షతో రాష్ట్రమంతా జిల్లా పరిషత్ చైర్మన్లు మరియు ఎంపీపీలు జడ్పిటిసిలు ఎంపీటీసీలు అయ్యారు తప్ప మేము ప్రజల్లోకి వచ్చి ఉంటే మీరందరూ ఓడిపోయే వారిని ఆయన సవాల్ విసిరారు.ప్రజల అభివృద్ధికి నోచుకోలేని మీరా తెలుగుదేశంపై విమర్శలు గుప్పిస్తున్నారని వైసిపి నేతలను హెచ్చరించారు.వి,కోట గ్రామపంచాయతీలో తెలుగుదేశం పార్టీ తరఫున గట్టిగా ప్రజల్లో తిరిగి ఉంటే వీకోట సర్పంచిగా గెలిచేవారానని ప్రశ్నించారు?. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పాఠశాల నిధులను మండలంలో 200 పైగా పాఠశాలలుంటే 20% కూడా నాడు నేడు పనులను చేయకుండా లక్షల రూపాయలు దోచుకున్నారని మండిపడ్డారు. మండలంలో అనేక పాఠశాలలు మట్టి గోడలుగా దర్శనమిస్తున్నాయని విమర్శించారు.ప్రజలకు నవరత్నాలు ద్వారా మేలు జరగలేదు గానీ నవగ్రహాల లాగా ప్రజలను శనీశ్వరుడు పట్టినట్లు ఐదు సంవత్సరాలు పీడించినందుకు ఎన్నికల్లో బుద్ధి చెప్పారన్నారు. మాజీ మండల కార్యదర్శి సోము మాట్లాడుతూ ఎంపీపీ యువరాజుకు చాలెంజ్ విసురుతూ ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హత లేని నీవు, ముగ్గురు బిడ్డల్లో మగ బిడ్డని దాచి పెట్టావా అని ప్రశ్నించారు. నా చాలెంజెని స్వీకరించి ఇప్పటికి కూడా మించిపోయింది లేదు రా ఎంతమంది బిడ్డలు మండల ప్రజలకు తెలుసునన్నారు. మండల కార్యదర్శి ఈశ్వర్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వెంకట గౌడ మరియు మాజీ సర్పంచ్ బిళ్ళపై తెలిసి మాట్లాడండి, తెలియక మాట్లాడుతున్నారని అప్పటి రాష్ట్ర మాజీ మంత్రి ప్రస్తుత శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్లకు గాను ఏషియన్ బ్యాంకు నుండి నిధులు మంజూరైనప్పటికీ భూమి పూజ అనంతరం జరిగిన ఎన్నికల్లో వైయస్సార్ అధికారంలోకి రావడంతో తెలుగుదేశం హయాంలో మంజూరు చేసినటువంటి నిధులు రెండు సంవత్సరాల తర్వాత సిసి రోడ్లు వేశారు. పదే పదే పదే అంబేద్కర్ భవన్,బీసీ భవన్,కోల్డ్ స్టోరేజ్, స్టేడియంలకు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 25% నిధులతో పనులను ప్రారంభించిన భవనాలను అర్ధాంతరంగా రద్దుచేసి వీటికి కేటాయించిన నిధులను పక్కదోవ పట్టించినది వైయస్సార్ ప్రభుత్వమే కదా అన్నారు.విశ్వనాథ్ మాట్లాడుతూ గడిచిన పాలనలో అన్ని కార్పోరేషన్లకు చైర్మన్ లను నియమించారని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా అభివృద్ధి పొందేందుకు ప్రయత్నం చేస్తే నవరత్నాలు వస్తున్నాయని అన్ని కార్పొరేషన్లకు చెందిన కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులను ఇష్టానుసారంగా వాడుకొన్నారని గుర్తు చేశారు. మాజీ కో ఆప్షన్ సభ్యులు రోహుల్ల మాట్లాడుత మైనారిటీ వసతి గృహానికి కేటాయించిన భూమిలో మాజీ ఎమ్మెల్యే ఒక ఎకరా స్మశానానికి ఇవ్వడం దారుణం అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో షాదీ మహల్ పూర్తి చేస్తామని గుర్తుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామ్మూర్తి, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సభ్యులు డైరెక్టర్ ధీరజ్, రాము, గౌస్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పాశం సునీల్ కుమార్ నియామకంపై హర్షం

## - ఈశ్వరవాకలో మిన్నంటిన టీడీపీ సంబరాలు





**చిట్టమూరు, పబ్లిక్ టుడే:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ పాశం సునీల్ కుమార్ నియమితులవ్వడం పట్ల గూడూరు నియోజకవర్గవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో చిట్టమూరు మండలం ఈశ్వరవాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించాయి.చిట్టమూరు మండల పార్టీ అధ్యక్షులు వనపర్తి కిషోర్ నాయుడు సూచన మేరకు, సొసైటీ చైర్మన్ గుండుబోయిన కస్తూరయ్య సలహాతో ఈ వేడుకలు జరిగాయి. పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివచ్చి బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.

**ఎమ్మెల్యే ఆశయాలకు అనుగుణంగా పదవి - ఎల్లసిరి నాగార్జున:**
ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎల్లసిరి నాగార్జున మాట్లాడుతూ, పాశం సునీల్ కుమార్ కష్టానికి, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతకు ఈ పదవి దక్కిందని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే ఈ నియామకం పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ, సునీల్ కుమార్ కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి సునీల్ కుమార్ మరింత కృషి చేస్తారని, ఎమ్మెల్యే నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపిస్తామని నాగార్జున ధీమా వ్యక్తం చేశారు. ఈ సంబరాల్లో టీడీపీ యువ నాయకులు రవి, మురళి, శ్రీను, సీనియర్ నాయకులు సుబ్బయ్య, సురేష్ పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు ఈశ్వర్, మనీ, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టీడీపీ పొలిటి బ్యూరో సభ్యులుగా

# చిత్తూరు ఎంపీ దగ్గుమల ప్రసాదరావు ఎంపిక

**చిత్తూరు, పబ్లిక్ టుడే:** టిడిపి అత్యున్నత నిర్ణయాధికార మండల అయిన పొలిట్ బ్యూరోలో చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావుకు స్థానం లభించడం అరుదైన గౌరవం అని ఎంపీపీ ఆర్ ఓ వెంకటసుబ్బయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా నేడు ప్రకటించారు రాజకీయాల్లోకి అనూహ్యంగా అడుగుపెట్టి భారీ మెజారిటీతో ఎంపీగా విజయం సాధించిన దగ్గుమల్ల ప్రసాదరావుకు ఈ పదవి దక్కడం విశేష ప్రాధాన్యత సంతరించుకుందని ఆయన తెలిపారు ఆయన జూన్ 22 న లోక్సభలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా నియమితులయ్యారని ఆయన గుర్తు చేశారు. జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను జిల్లా ప్రజలు ముఖ్యంగా మామిటలు వచ్చినవఎదుర్కొంటున్న సమస్యలను ఆయన పార్లమెంటులో ప్రశ్నించారని ఆయన తెలిపారు. తన ప్రతిభను చూసి చంద్రబాబు నాయుడు మన్ననలు పొందాల రని అత్యున్నత స్థానమైన పొలిట్ బ్యూరోకు ఎన్నిక కావడం సంతోషకరమని ఆయన అన్నారు. ప్రతిష్టాత్మక వేదికలో దగ్గు మల ప్రసాదరావు చోటు సంపాదించడం ఆయన రాజకీయ ప్రస్థానానికి పెద్ద మేలు రాయిగా ఆయన అభివర్ణించారు. సుదీర్ఘకాలం ఆదాయపు పన్ను శాఖలో ఉన్నతాధికారిగా సేవలందించిన ఆయన హైదరాబాద్ నుంచి పూనే వరకు పలు కీలక కేంద్రాల్లో పని చేశారని, హోదా ఆర్థిక ఎలాంటి కొరత లేని పరిస్థితుల్లోనూ ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ముందు స్వచ్ఛంద పదవి విరమణ చేశారని ఆయన గుర్తు చేశారు. చిన్ననాటి నుంచి సేవా భావం కలిగిన ఆయన స్వ గ్రామంలో లైబ్రరీమించడం పేదలకు ఆర్థిక సహాయం చేయడం వంటి కార్యక్రమాల ద్వారా సామాజిక సేవలో సేవలందించారని ఆయన



తెలిపారు. రాజకీయాల్లోకి రావాలని ఆలోచన లేకపోయినా ప్రజలకు మరింత విస్తృత స్థాయిలో సేవ చేయాలంటే రాజకీయ రంగమే సరైన వేదిక అని ఆయన అభిప్రాయంతో ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు విజన్ ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరారని, బాపట్ల నుంచి పోటీ చేయాలనుకున్న చిత్తూరు పార్లమెంటు స్థానం నుంచి పోటీకి దిగారని ఆయన చెప్పారు. సమస్యలను లోతుగా అధ్యయనం చేయడం రూపొందించిన స్పష్టమైన ఎన్నికల ప్రణాళిక ఆయనకు బలాన్ని ఇచ్చిందని, విద్య, తాగునీరు, పరిశ్రమలు, రైతు సంక్షేమం వంటి అంశాలను ప్రధానంగా తీసుకుని ప్రజలకు వెళ్లడంతో ఆదరణ లభించిందని ఆయన పేర్కొన్నారు. ఎంపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దగ్గు మళ్ల తన చురుకుతానాన్ని కొనసాగిస్తూ పార్లమెంటులో చిత్తూరు అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలను ప్రస్తావించారని, ముఖ్యంగా మామిడి రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, మామిడి బోర్డ్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారని ఆయన తెలిపారు. టిటిడి ద్వారా మామిడి గుజ్జు కొనుగోలు చేయాలన్న అంశాన్ని కూడా ప్రస్తావించారని ఆయన పేర్కొన్నారు. పాకాల కాట్పాడి రైల్వే లైన్ వేగవంతం గ్రామీణ రహదారుల నిర్మాణం కేంద్ర విద్యాలయాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై గట్టిగా పార్లమెంటులో వాదించారని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు, జాబ్ మేళాల నిర్వహణ, పరిశ్రమల స్థాపన వంటి అంశాల ముందుకు తెచ్చారని ఆయన తెలిపారు. మహిళా సాధికారత విషయంలో సాయం సంఘాలకు మరింత ఆర్థిక బలం కల్పించాలని పార్లమెంట్లో ఆయన నిలదీస్తారని తెలిపారు. పార్టీ మేనిఫెస్టో రూపకల్పన నుంచి రాజకీయ మార్గదర్శకత్వం వరకు ప్రతి అంశంలో పొలిటి బ్యూరో కీలక పాత్ర పోషిస్తుందని, పార్టీ కమిషన్ను కాపాడడం జిల్లాల వారీగా పార్టీ బలోపేతానికి మార్గ నిర్దేశం చేయడం కూడా మండల బాధ్యతలో ఒకటని ఆయన తెలిపారు. అధినేతకు సలహాలు ఇవ్వడం పొలిటి బ్యూరో కీలకంగా వ్యవహరిస్తుందని అలాంటి కమిటీలో చోటు దక్కడం అత్యున్నత గౌరవమని ఆయన తెలిపారు. తాగునీటి సమస్య, నిరుద్యోగం, రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని పనిచేస్తానని, పొలిట్ బ్యూరో సభ్యత్వం ఆయనకు మరింత రాజకీయ బలం ఇవ్వనుందని ఆయన తెలిపారు. చిత్తూరు వానిని రాష్ట్ర జాతీయ స్థాయిలో మరింత బలంగా వినిపించే అవకాశాన్ని కల్పించాలని, సాధారణ సేవా కార్యక్రమాలతో ప్రారంభమైన దగ్గుబాటి ప్రస్థానం ఇప్పుడు టిడిపి అత్యంత వేదిక వరకు చేరడం ఆయన కృషి నిదర్శనమని ఆయన కొనియాడారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

## - వాకాడు మండల కాంప్లెక్స్ ఆవరణలో

## ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శీతల చలివేంద్రం ప్రారంభం

**వాకాడు, పబ్లిక్ టుడే:** వివిధ పనుల మీద మండల కాంప్లెక్స్ కు వచ్చే ప్రతి వ్యక్తికి ఈ వేసవికాలంలో చల్లని నీటిని అందించే నిమిత్తం ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ శీతల చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం దానిని నేను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని వాకాడు మండల తహసిల్దార్ ఎస్‌డి ఇక్బాల్ అన్నారు. గురువారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన విద్యా ప్రదాత స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు శ్రీమతి ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ 18 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజల దాహార్తిని తీర్చే నిమిత్తం శీతల చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని వాకాడు తాసిల్దార్ ప్రారంభించి కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఆయనే స్వయంగా చల్లని నీటిని అందించడం విశేషం. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో ప్రజలకు అవసరమైన ఈ చలివేంద్రం ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని శీతల చలివేంద్రశీ ద్వారా వేసవి దాహార్తిని తీర్చుకోవాలని ఇలాంటి మంచి కార్యక్రమాన్ని తన చేతుల మీదగా ప్రారంభించడం ఎంతో అభినందించదగ్గ విషయమని ఈ కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేయడం చాలా ఆనందదాయకమన్నారు. ఇప్పటికే పలు పర్యాయాలు వాగాడులో జరిగిన కార్యక్రమాలకు నన్ను ఆహ్వానించడం జరిగిందని నేటికీ ఈ చలివేంద్రం ప్రారంభించడం ద్వారా ఎంత మంచి కార్యక్రమాలను తాను మిస్ అయ్యానని వివిధ పనుల కారణంగానే ఎంవి రావు ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు హాజరు కాలేయకపోయానని నేటితో ఆ సమస్య తీరిందన్నారు.



ఎంవి రావు ఫౌండేషన్ గత 18 సంవత్సరాలలో 11027 కార్యక్రమాలు చేయడం ఇది ఒక గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ అని ఆయన కొనియాడారు. తమ ఫౌండేషన్ చేసే ఈ కార్యక్రమానికి తహసిల్దారు గారు ముఖ్యఅతిథిగా రావడం అభినందనీయమని లీలామోహన్ కృష్ణ అన్నారు. తన తండ్రి దగ్గర విద్యను అభ్యసించిన చిన్నారులు ఇద్దరు ఈ కార్యాలయంలో ఉండటం వల్ల వారి అభ్యర్థన మేరకు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించామని ప్రతి ఒక్కరూ ఈ చల్లని నీటిని తాగి సేద తీరాలని ఆయన కోరారు. అనంతరం తాసిల్దార్ శీతల చలివేంద్రాన్ని ప్రారంభించి అక్కడ ఉన్న ప్రతి ఒక్కరికి తాగునీటిని అందించారు. ఈ వేసవి చలివేంద్రం ఆగస్టు వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవీ రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి, తహసిల్దార్ ఎస్ డి ఇక్బాల్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పామంజి కృష్ణయ్య ఎన్ఎంయు వాక్యాలు డిపో అధ్యక్షులు ప్రశాంత్,ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.